# సిద్ధిపేటలో సామాజిక కంటి పరీక్షా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎల్విపిఇఐ & స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్

*సిద్ధిపేట జిల్లాలో 9 మండలాలలోని 180 జిల్లాలలో 500,000 ప్రజలు ఈ ప్రాజెక్ట్ పరిధిలోనికి వస్తారు*

దృష్టి వైకల్యం ప్రపంచవ్యాప్తంగా 253 మిలియన్ ప్రజలను ప్రభావితం చేస్తున్న ఒక భౌగోళిక ప్రజారోగ్య సమస్య. అంధత్వం మరియు తీవ్ర దృష్టి వైకల్యంవలన ప్రభావితమయినవారిలో తొంభై శాతం ఆరోగ్య సంరక్షణ వనరులు మరియు మౌలిక వసతులు పరిమితంగా ఉన్న లేదా పంపిణీ సరిగ్గా లేని అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా అధిక-నాణ్యతగల కంటి ఆరోగ్య సేవల అందుబాటు చాలా కీలకమైనది.

అందరికీ నాణ్యమైన నేత్ర సంరక్షణా సేవలను అందుబాటులో ఉంచాలనే ఉమ్మడి లక్ష్య దిశలో స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) తమ భాగస్వామ్యాన్ని ఎస్‌సిబి 'సీయింగ్ ఈజ్ బిలీవింగ్ (ఎస్ఐబి)' కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2019 సంవత్సరంలో ప్రారంభించారు. ఎస్ఐబి కార్యక్రమం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థ అంతటా సామాజిక ఔట్రీచ్ మరియు విద్యా కార్యక్రమాలను అభివృద్ధి చేయడంలో గణనీయంగా దోహదపడింది. ఇప్పటివరకూ విజయవంతంగా నిర్వహించిన రెండు మౌలిక కార్యక్రమాలు: (ఎ) స్టాండర్డ్ ఛార్టర్డ్-ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ (బి) ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్ మోడల్. మహిళా సాధికారత మరియు సమాజంలోని యువ మరియు దుర్బల సభ్యులకు ఉపాధి అవకాశాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టితో, భాగస్వామ్యం ఇప్పటివరకూ 270,000 కు పైగా ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపింది.

ఈ విజయవంతమైన భాగస్వామ్యం ఆధారంగా, ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణా సౌకర్యాలతోపాటు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ మరియు ఎల్విపిఇఐ ఇప్పుడు తెలంగాణాలోని సిద్ధిపేట జిల్లాలో ఒక భారీ సామాజిక కంటి పరీక్షా ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంద్వారా రాబోయే నాలుగు సంవత్సరాలలో సిద్ధిపేట జిల్లాలోని 9 మండలాలలో 180 గ్రామాలలో 500,000 మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ వృద్ధులు, మహిళలు మరియు పిల్లలతో సహా దుర్బల జనాభాకు సేవ చేయడంపై ప్రత్యేక దృష్టి పెడుతుంది.

'క్లోజింగ్ ది గ్యాప్' అని పిలువబడే ఈ ప్రాజెక్ట్ సిద్ధిపేటలోని ఎల్విపిఇఐ ద్వితీయ శ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం 'కృష్ణ సింధూర ఐ సెంటర్' ద్వారా అమలు చేయబడుతుంది. ప్రాజెక్ట్ లక్ష్యాలు:

- అత్యుత్తమ నాణ్యతగల నేత్ర సంరక్షణా సేవలను అందించడానికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలోని స్థానిక వనరుల సామర్థ్యాన్ని వృద్ధి చేయడం;
- సామాజిక కంటి ఆరోగ్య సిబ్బందిని నిమగ్నం చేయడం;
- కంటి సమస్యలున్న వ్యక్తులను గుర్తించడానికి ఇంటివద్ద కంటి పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహించడం;
- అవసరమున్న వారందరికీ జిల్లాలోని ప్రాథమిక మరియు ద్వితీయశ్రేణి కేంద్రాలలో మరియు తృతీయశ్రేణి సంరక్షణా సేవలకొరకు హైదరాబాదులోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో రెఫరల్స్ మరియు సేవలను అందించడం.

ఈ ప్రాజెక్ట్ ముగింపు సమయానికి, జిల్లాలో ఒక బలమైన నేత్ర సంరక్షణ మౌలిక సదుపాయాలు మరియు సుస్థిరమైన నేత్ర సంరక్షణా సేవలను అందించగల సుశిక్షితులైన సిబ్బంది ఉంటాయి. ఇది ప్రస్తుత అంధత్వ ప్రాబల్యాన్ని 2% నుంచి దాదాపు 0.3% కు తగ్గిస్తుందని భావిస్తున్నారు.

**ఎల్వీపిఇఐ-ఎస్‌సిబి భాగస్వామ్యంలో అమలుచేయబడిన ప్రాజెక్ట్‌ల ప్రస్తుత ప్రభావం:**

***స్టాండర్డ్ ఛార్టర్డ్-ఎల్వీపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్***

- అత్యుత్తమ నాణ్యతగల నేత్ర సంరక్షణ విద్యా జాతీయ వనరుల కేంద్రం మరియు 10 విద్యా కేంద్రాలు స్థాపించింది.
- ప్రపంచవ్యాప్తంగా 58,000కు పైగా నేత్ర సంరక్షణా సిబ్బందికి శిక్షణ ఇవ్వబడింది. అందులో 70%కు పైగా స్త్రీలు.
  - వారి జీవన నాణ్యతలో చెప్పుకోదగ్గ మెరుగుదలకు దారితీస్తూ 1,200కు పైగా శిక్షిత గ్రామీణ యువత స్థిరమైన ఉపాధి మరియు ఇంటర్న్‌షిప్‌లను పొందారు.
  - ప్రస్తుతం, మా నిరంతర వృత్తి అభివృద్ధి కార్యక్రమాలనుంచి 8,000కు పైగా శిక్షితులు వార్షికంగా ప్రయోజనం పొందుతున్నారు.
  - దేశవ్యాప్తంగా వివిధ కాలేజీలనుంచి దాదాపు 5,000మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ ఆప్థల్మాలజీ మరియు ఆప్టోమెట్రీ విద్యార్థులు మరియు ఫాకల్టీ దూరాలు మరియు సమయ మండలాల అడ్డంకులను అధిగమిస్తూ, అత్యంత-నాణ్యతగల నేత్ర సంరక్షణ ఆన్లైన్ విద్యవలన ప్రయోజనం పొందుతున్నారు.
  - సామాజిక మాధ్యమాల వేదికలపై ఉన్న విద్యా విషయాలనుంచి దాదాపు 10,000 జ్ఞాన అన్వేషకులు ప్రయోజనం పొందుతారని ఒక అంచనా.

*ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్ మోడల్*

- ఈ భాగస్వామ్యంలో భాగంగా, నిబద్ధిత 63 దృష్టి కేంద్రాలలో 41కి పైగా సాంకేతిక-ఆధారిత భవిష్య దృష్టి కేంద్రాలు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో ఇప్పటికే స్థాపించబడ్డాయి. మిగిలిన 22 మార్చి 2024 నాటికి స్థాపించబడతాయి.
- ఇప్పటివరకూ, ఈ కేంద్రాలు 212,000కు పైగా వ్యక్తులకు ఉచితంగా సేవలను అందించాయి. అందులో 48% స్త్రీలు.
- ఎస్‌సిబి మద్దతుతో స్థాపించిన అన్ని దృష్టి కేంద్రాలలో, ఈ కేంద్రాల నిర్వహణకు బాధ్యులయిన విజన్ టెక్నీషియన్ సిబ్బందిలో 61% స్త్రీలు.
- ఈ కేంద్రాలు కేవలం ప్రాథమిక నేత్ర సంరక్షణా సేవలను అందించడమే కాకుండా, ఆధునిక సాంకేతికతను కూడా కలిగి ఉన్నాయి:
    - దృష్టిహాని కలిగించే సమస్యలయిన గ్లకోమా మరియు రెటినల్ వ్యాధులను గుర్తించడంలో సహాయపడే పోర్టబుల్ పెరీమీటర్లు మరియు ఫండస్ కెమెరాలు ఈ కేంద్రాలలో ఉన్నాయి.
    - అంతేకాక, టెలీఆప్థల్మాలజీ సౌకర్యం శిక్షితులైన ఆప్థల్మాలజిస్టులతో ఫాలో-అప్ సంరక్షణతోపాటు ప్రాథమిక కన్సల్టేషన్లు మరియు నిర్ధారణాలకు వెసులుబాటు కల్పిస్తుంది. ఇది ద్వితీయశ్రేణి మరియు తృతీయశ్రేణి కేంద్రాలకు ప్రయాణించడానికి రోగులు వెచ్చించే సమయాన్ని మరియు ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 280+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.